క్లుప్తంగా

గ్రాడ్యుయేషన్ డే వేడుకలు


వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు

నకిరేకల్ : చందుపట్ల గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించి గ్రాడ్యుయేషన్ పట్టాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఇమడపాక లక్ష్మీ వెంకన్న, సూపర్‌వైజర్ సునీత, అంగన్‌వాడీ టీచర్ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

నేడు విగ్రహాల ఆవిష్కరణ

చిట్యాల : మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ మెమోరియల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేడ్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాల ఆవిష్కరణ గురువారం చేయనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు బుస్సు మధుసూదన్, ప్రధాన కార్యదర్శి దుబ్బ విఘ్నేశ్వర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యతోపాటు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ హాజరవుతారని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, ప్రజల హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఈదమ్మ ఆలయ వార్షికోత్సవం

చిట్యాల : మండలంలోని వెలిమినేడు గ్రామంలో ఈదమ్మ ఆలయ ద్వితీయ వార్షికోత్సవాన్ని గౌడ కులస్తులు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమం చేశారు. గ్రామస్తులకు, భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఆ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ జిల్లా నాయకురాలు అంతటి పారిజాతనర్సింహగౌడ్ ఏర్పాటు చేశారు. నాతి మంజుల శ్రీనుగౌడ్, కాటం సత్తయ్య, గోలి గణేశ్, నాతి గోపాల్, బొడ్డుపల్లి శ్రీను, శ్రవణ్, మహేష్, అర్రూరి నర్సింహ, అర్రూరి శ్రీను పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నాంపల్లి : మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామ పాఠశాలలో మన ఊరు–మన బడి కార్యక్రమంలో భాగంగా రూ.42లక్షల వ్యయంతో చేపడుతున్న అభివృద్ధి పనులకు ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేతరవీందర్‌రెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు మండల కన్వీనర్ ఏడుదొడ్ల రవీంధర్ రెడ్డి, సర్పంచ్ అంగిరేకుల పాండు, ఎంపీటీసీ బెక్కం రమేష్, ఎస్‌ఎంసీ చైర్మన్ ఆవుల పారిజాత, ప్రధానోపాధ్యాయురాలు అలివేలు, ఆవుల వెంకటయ్య, గోపు వెంకటయ్య, ఈదయ్య, కార్యదర్శి జావిద్ పాల్గొన్నారు.

భూములు అమ్ముకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలి

నల్లగొండ : నల్లగొండ పట్టణంలోని లతీఫుల్లా షాఖాద్రీ దర్గాకు చెందిన వందల ఎకరాల వక్ఫ్ బోర్డు భూమిని అమ్ముకుంటున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని జాతీయ మైనార్టీ కమిషన్ సభ్యురాలు సయ్యద్ షహజాదీకి మాజీ కౌన్సిలర్ ఇంతియాజ్ అలీ నల్లగొండలో ఫిర్యాదు చేశారు. వక్ఫ్ బోర్డుకు చెందిన 536 ఎకరాల భూమిని కొన్ని సంవత్సరాలుగా కొందరు సొంత భూములుగా నమ్మించి అమ్ముకుంటున్నారని ఆరోపించారు. దర్గాకు ఎలాంటి సంబంధం లేనివారు తమకు తామే ముజావర్లుగా ప్రకటించుకుని ఓ ముఠాగా ఏర్పాటై విలువైన వక్ఫ్ భూములను అమ్ముకుంటున్నారని ఆ లేఖలో పేర్కొన్నారు. 11 సంవత్సరాలుగా అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నా నేటికీ చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. అక్రమంగా భూములు అమ్ముకుంటున్నవారిపై కఠిన చర్యలు తీసుకుని ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు.

ఆలయాల పునర్నిర్మాణానికి శంకుస్థాపన

నార్కట్‌పల్లి : మండలంలోని గోపలాయపల్లి గ్రామంలో బుధవారం బొడ్రాయి, మైసమ్మ, మారేమ్మ, ముత్యాలమ్మ ఆలయాల పునర్నిర్మాణానికి స్థానిక సర్పంచ్ గోసుల భద్రాచలం ఐడీయల్ కంపెనీ జీఎం జీవన్‌రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. వేద పండితులు గుండెపూడి జానకిరామశర్మ, ఉత్తరపల్లి నర్సింహాచార్యులు, అక్కెనపల్లి భీష్మాచార్యులు, బేతోజు సత్యనారాయణచార్యులు, సత్యనారాయణశర్మల ఆధ్వర్యంలో వేదమంత్రాల మధ్య భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సైదులు, బాంబుల కంపెనీ మేనేజర్ సంజీవ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ నర్ర నర్సిరెడ్డి, గుత్తా కృష్ణారెడ్డి, మచ్చ ముత్యాలు, కామని శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

నిధులున్నా ముందుకు సాగని పనులు

- కనగల్ మండలంలో 10 నూతన గ్రామపంచాయతీ భవనాలు మంజూరు
- ఒక్కో భవనానికి రూ.20లక్షల నిధులు
- నిర్మాణానికి ముందుకు రాని కాంట్రాక్టర్లు



ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన బుడుమర్లపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం

కనగల్ : సొంత భవనాలు లేక అద్దె ఇళ్లు, ప్రభుత్వ బడుల్లో కార్యకలాపాలు సాగిస్తున్న గ్రామపంచాయతీలకు ఊరటనిస్తూ పక్కా భవనాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. నిధులు విడుదల చేసి నెల రోజులు గడిచినా కనగల్ మండలంలోని మూడు గ్రామపంచాయతీలు మినహా మిగతా ఏడు గ్రామాల్లో పూనాది రాయి పడలేదు. బిల్లుల మంజూరులో జాప్యం జరుగుతుందన్న కారణంతో సర్పంచ్‌లు ముందుకు రావడం లేదన్న ప్రచారం జరుగుతోంది. వేసిన సీసీ రోడ్లకే బిల్లులు రాకపోగా మళ్లీ భవనాలు కట్టాలంటే జంకుతున్నారు. ఇదిలావుంటే పంచాయతీ భవనాలు నిర్మించిన కాంట్రాక్టర్లకు లాభాలు ఉండవని కొంత ప్రచారం జరుగుతోంది.

ప్రతి పంచాయతీకి రూ.20లక్షలు

కనగల్ మండలంలో మొత్తం 31 గ్రామపంచాయతీలు ఉండగా అమ్మగూడెం, బుడుమర్లపల్లి, ఇరుగంటిపల్లి, ఇస్లాంనగర్, జంగమయగూడెం, కురంపల్లి, లింగాలగూడెం, ఎం గౌరారం, మార్తినేనిగూడెం, పర్వతగిరి గ్రామాల్లో ప్రభుత్వం 10 నూతన గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరు చేసింది. ఈ గ్రామాల్లో ఇప్పటి వరకు పక్కా పంచాయతీ భవనాలు లేక అద్దె ఇళ్లు, పాఠశాలల్లో పాలన కొనసాగిస్తున్నారు. ఒక్కో భవనానికి రూ.20లక్షలు మంజూరు కాగా ఉపాధి హామీ పథకం ద్వారా వీటి నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ఉపాధిహామీ మెటీరియల్ కాంపోనెంట్ నిధులతో ఈ భవనాలను నిర్మించనున్నారు.

ఉపాధి నిధులు కావడంతో..

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా పంచాయతీ భవనాలు మంజూరు కావడంతో నిర్మాణానికి ఎవరూ ముందుకు రావడం లేదు. భవనం పూర్తయిన తరువాత నిధుల మంజూరులో అధికారులు తీవ్ర జాప్యం చేస్తారని పలువురు ఆరోపిస్తున్నారు. సొంత ఖర్చులతో గ్రామపంచాయతీ భవనాలు నిర్మించి అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తోందని, బిల్లులు సకాలంలో రావన్న కారణంతోనే సర్పంచ్‌లు పంచాయతీల భవనాల నిర్మాణాలకు ముందుకు రావడం లేదని తెలుస్తోంది.

పనులు మొదలు పెట్టాలి



మా గ్రామానికి నూతన గ్రామపంచాయతీ భవనం మంజూరై నెల రోజులు దాటినా నేటికి పనులు ప్రారంభం కాలేదు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలి. గతంలో ఉన్న పాత భవనం లోతట్టు ప్రాంతంలో ఉండడంతో వర్షాకాలం వస్తే మోకాల్లోతు నీళ్లు నిలిచేవి. నూతన భవనం నిర్మిస్తే పాలన కార్యక్రమాలు సజావుగా నడిచే అవకాశం ఉంటుంది.

– నంద్యాల రవీందర్‌రెడ్డి, కురంపల్లి గ్రామస్తుడు

త్వరగా పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటాం



గ్రామపంచాయతీ భవనాలు మంజూరైన విషయాన్ని స్థానిక సర్పంచ్‌లకు చెప్పాం. వారు త్వరగా భవన నిర్మాణ పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలి. అన్నింటిని వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకుంటాం. బిల్లుల్లో జాప్యం లేకుండా సకాలంలో వచ్చేలా చూస్తాం. బుడుమర్లపల్లి, ఎం గౌరారం, పర్వతగిరి గ్రామాల్లో ఫిల్లర్ల దశలో ఉన్నాయి. మిగతావి కూడా ప్రారంభించే విధంగా చూస్తున్నాం. కొన్ని గ్రామాల్లో స్థలాల సమస్య ఉంది. వాటిని కూడా పరిష్కరిస్తున్నాం

–శ్రీనివాస్, ఏఈ, పీఆర్

చండూరు అభివృద్ధిపై రాజీపడేది లేదు

- మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల


సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

చండూరు : చండూరు మున్సిపాలిటీ అభివృద్ధిపై రాజీపడేది లేదని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. చండూరు మున్సిపల్ పరిధిలోని 4, 5 వార్డుల్లో బుధవారం ఎమ్మెల్యే కూసుకుంట్ల పర్యటించారు. వార్డు ప్రజలను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. రెండు వార్డుల్లో డ్రెయినేజీ, సీసీ రోడ్లు వెంటనే పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా చండూరు మున్సిపాలిటీకి ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చండూరుపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనం ఏర్పాటుకు తను నిధుల మంజూరు చేస్తానన్నారు. అనంతరం స్థానిక మార్కెట్‌యార్డులో సమీకృత మార్కెట్ ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు. ఆయన వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ తోకల చంద్రకళ, వెంకన్న, కౌన్సిలర్ కోడి వెంకన్న, అన్నెపర్తి శేఖర్, చిలుకూరి రాధిక శ్రీనివాస్, కొన్‌రెడ్డి యాదయ్య, నాయకులు బోయపల్లి అనంత రాజు, బొమ్మరబోయిన వెంకన్న, భూతరాజు దశరథ, నకిరేకంటి రామలింగం గౌడ్ తదితరులు ఉన్నారు.

తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది


కేతేపల్లి : గుడివాడలో తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కేతేపల్లి : తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. అకాల వర్షాలకు మండలంలోని గుడివాడ, ఇప్పలగూడెం కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం రాశులను బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ఆందోళన చెందవద్దని, నష్టపోయిన రైతులకు పరిహారం అందించేందుకు కృషి చేస్తామన్నారు. వ్యవసాయ అధికారులు ఇప్పటికే పంటనష్టం అంచనా వేస్తున్నారని, అన్ని మండలాల ప్రజాప్రతినిధులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులకు మనోధైర్యం కల్పించాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట నకిరేకల్ ఏఎంసీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, గుడివాడ సర్పంచ్ కట్ట శ్రవణ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మారం వెంకట్‌రెడ్డి, ఇనుపాముల శివాలయ చైర్మన్ కానుగు యాదగిరి తదితరులు ఉన్నారు.

'కంటి వెలుగు'ప్రారంభం

కట్టంగూర్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. బుధవారం మండలంలోని పిట్టంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కంటి సమస్యలు ఉండి ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకునే స్తోమత లేని నిరుపేదల కోసమే సీఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని అన్నారు. కంటి వెలుగు కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తరాల బలరాం, సర్పంచ్ పనాస సైదులు, ఎంపీటీసీ పాలడుగు హరికృష్ణ, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు జానీపాషా, పల్సాటి సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే దీక్షలు


దీక్ష చేస్తున్న గ్రామస్తులు

మునుగోడు : మండల పరిధిలోని కిష్టాపురం గ్రామంలో ఫార్మా కంపెనీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ చేపట్టిన దీక్షలు కొనసాగుతున్నాయి. దీక్షలకు బుధవారం వినాయక యూత్ అసోసియేషన్ సభ్యులు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఫార్మా వ్యతిరేక కమిటీ అధ్యక్షుడు ఎంపీటీసీ భీమనపల్లి సైదులు, వినాయక యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉప సర్పంచ్ ఆకుల అనిల్, గ్రామ కమిటీ అధ్యక్షుడు నందిపాటి వెంకన్న, ఉమ్మెత్తల శేఖర్, కోనేటి సుదర్శన్, ఏనుగుల కిష్టయ్య, ఉమ్మెత్త సాగర్, వడ్డేపల్లి సుధాకర్, ఏనుగుల కృష్ణమూర్తి, చెనగోని సైదులు, ఆకుల ప్రశాంత్, బింగి రాజు, వంశీ పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

నకిరేకల్ : భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి –సబితమ్మ వివాహ వార్షికోత్సవం సందర్భంగా నకిరేకల్ మండలం తాటికల్‌లోని వృద్ధాశ్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు దైద రవీందర్ ఆధ్వర్యంలో బుధవారం అన్నదానం, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు గాజుల సుకన్యశ్రీనివాస్, దైద స్వప్న, నాయకులు యూసఫ్, ధనమ్మ, రాజశేఖర్‌గౌడ్, మహేష్‌గౌడ్, సతీష్, నక్షత్ తదితరులు పాల్గొన్నారు.

పరిహారం అందించాలని వినతి

మర్రిగూడ : శివన్నగూడ రిజర్వాయర్‌లో ముంపునకు గురవుతున్న చర్లగూడ గ్రామస్తులకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీతోపాటు పూర్తిస్థాయిలో పరిహారం చెల్లించి ఇచ్చిన హామీలు అమలుచేయాలని కోరుతూ బుధవారం కలెక్టరేట్‌లో భూ నిర్వాసితులు వినతిపత్రం అందజేశారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం, పునరావాసం కల్పించి 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి ప్యాకేజీ వర్తింపజేయాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో వల్లపు కేశవులుగౌడ్, ఎరుకల రాములు, కుంచపు కొండయ్య, యాదయ్య, నర్సింహ, రాములు తదితరులు ఉన్నారు.

పండ్ల తోటల పరిశీలన


మంగళపల్లిలో నేలకూలిన నిమ్మ చెట్టును పరిశీలిస్తున్న హార్టికల్చర్ అధికారి విద్యాసాగర్

నకిరేకల్ : అకాల వర్షానికి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. మంగళవారం రాత్రి ఈదురు గాలులతో కూడిన వర్షానికి నకిరేకల్ మండలంలోని పలు గ్రామాల్లో పండ్ల తోటలు దెబ్బతిన్నాయి. నకిరేకల్ మార్కెట్‌తోపాటు ఆయా గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉన్న ధాన్యం రాశులు తడిసిపోయాయి. మంగళపల్లిలో నిమ్మ చెట్లు నేలకూలాయి. బుధవారం మంగళపల్లి గ్రామంలో దెబ్బతిన్న తోటలను హార్టికల్చర్ అధికారి రావుల విద్యాసాగర్ పరిశీలించారు.

గంగపుత్రుల సమస్యలు పరిష్కరిస్తా


నియామక పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

రామగిరి(నల్లగొండ) : గంగపుత్రుల సమస్యలను పరిష్కరిస్తానని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. గంగపుత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మల్లయ్య అధ్యక్షతన నల్లగొండ పట్టణంలో బుధవారం గంగపుత్ర సంఘం నల్లగొండ జిల్లా నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించారు. నూతన కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి నియామక పత్రాలు అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాపర్తి మోహన్‌కృష్ణ, కార్యదర్శి అశోక్, ఇటికల సతీష్ తదితరులు పాల్గొన్నారు. అధ్యక్షుడిగా మునాసు ప్రసన్నకుమార్, సలహాదారులుగా పిల్లి సత్తయ్య, సింగం వెంకటయ్య, ప్రధాన కార్యదర్శిగా మంగినెపల్లి కిషన్, కోశాధికారిగా సింగం దుర్గయ్య ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలి


నాంపల్లిలో మాట్లాడుతున్న నెల్లికంటి సత్యం

నాంపల్లి : పెండింగ్‌లో ఉన్న కిష్టరాయిన్‌పల్లి, చర్లగూడెం ప్రాజెక్టులకు నిధులు మంజురు చేసి పూర్తి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నెల్లికంటి సత్యం చేపట్టిన పాదయాత్ర బుధవారం నాంపల్లి మండలంలోని దామెర గ్రామానికి చేరుకుంది. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో పార్టీ జెండాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ అంజాచారి, బి గాలయ్య, రామచంద్రం, బొల్గూరి నర్సింహ, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కె శ్రీనివాస్, జిల్లా మహిళా కన్వీనర్ గిరి రమ, వెంకటేశ్వర్లు, మురళీకృష్ణ, మండల కార్యదర్శి సుదనబోయిన రమేష్, సహాయ కార్యదర్శి ఊరుపాక వెంకటయ్య, గిరి స్వామి, కొరె సత్తయ్య, సత్తిరెడ్డి, జగన్, సైదమ్మ, మహేష్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుచేయాలి

మర్రిగూడ : ప్రజలకు ఇచ్చిన హామీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని వట్టిపల్లి, దామెరభీమనపల్లి, కమ్మగూడ గ్రామాల్లో 4వ రోజు పాదయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా శివన్నగూడ రిజర్వాయర్‌ను పూర్తిచేయడంలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి కరువైందన్నారు. అర్హులైన రైతులకు రూ.లక్ష రుణమాఫీ తక్షణమే అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఈ పాదయాత్రలో ప్రజాసంఘాల బాధ్యులు ఆర్.అంజాచారి, కె.శ్రీనివాస్, డి.గాలయ్య, మండల కార్యదర్శి ఈదుల భిక్షంరెడ్డి, బూడిద సురేష్, ఆకుల రఘుమయ్య, ఎరుకల నిరంజన్, కొన్రెడ్డి గిరీష్, రామలింగాచారి, కొమురయ్య, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలి


వెలిమినేడులో ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులతో మాట్లాడుతున్న డీఎస్‌ఓ వెంకటేశ్వర్లు

నకిరేకల్ : అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సీపీఎం జిల్లా నాయకురాలు కందాల ప్రమీల ప్రభుత్వాన్ని కోరారు. నకిరేకల్ మండలం మంగళపల్లి, తాటికల్, చీమలగడ్డలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ఆమె సందర్శించి రైతులతో మాట్లాడారు. కాంటాలు అయ్యి లోడింగ్ కాకుండా ఉన్న ధాన్యం తడిసినందున, ఎలాంటి షరతులు లేకుండా ఎగుమతులు చేయాలన్నారు. ఆమె వెంట వెంకట్‌గౌడ్, వంటిపాక వెంకటేశ్వర్లు, మర్రి వెంకయ్య, బచ్చుపల్లి లక్ష్మణరావు, బక్కయ్య తదితరులు ఉన్నారు.

రైతుల వద్ద అక్రమ వసూళ్లు నిలిపివేయాలి

చిట్యాల : రైతుల వద్ద అక్రమంగా డబ్బుల వసూళ్లు నిలిపివేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు బండ శ్రీశైలం, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్ డిమాండ్ చేశారు. చిన్నకాపర్తి, వెలిమినేడు, తాళ్లవెల్లెంల, ఉరుమడ్ల, ఆరెగూడెం ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి తడిసిన ధాన్యాన్ని బుధవారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు భూమి లీజు పేరుతో ప్రతి రైతు వద్ద క్వింటాలు ధాన్యానికి ఒక్క రూపాయి చొప్పున వసూలు చేస్తున్నారన్నారు. అంతేకాకుండా కాంటా వేసిన ధాన్యాన్ని లారీలో ఎగుమతి చేసి రైస్‌మిల్లుకు పంపిస్తే లారీని ఊడ్చడానికి రెండు వందల రూపాయల చొప్పున రైతుల వద్ద కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. గోనె సంచులకు రంధ్రాలు పడ్డాయని ప్రతి రైతు నుంచి బస్తాకు యాభై నుంచి నూటాయాభై గ్రాముల వరకు అదనంగా ధాన్యం తూకం వేస్తున్నారని దీంతో రైతులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. ఈ అంశాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ డీఎస్‌ఓ వెంకటేశ్వర్లుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహ, మాజీ జెడ్పీటీసీ పామనగుళ్ల అచ్చాలు, మెట్టు నర్సింహ, నకిరేకంటి రాములు, కోనేటి రాములు పాల్గొన్నారు.

వర్షానికి కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం

అకాల వర్షానికి వెలిమినేడు, చిన్నకాపర్తి, పెద్దకాపర్తి, పిట్టంపల్లి, గుండ్రాంపల్లి గ్రామాల్లోని పీఏసీఎస్, ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. అకస్మాత్తుగా మంగళవారం రాత్రి వర్షం కురవడంతో కొంతమంది రైతులు కేంద్రాల్లో ధాన్యం రాశులపై పట్టాలు కప్పి ఉంచలేదు. దీంతో ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. ఈ కొనుగోలు కేంద్రాల్లో సీసీ ప్లాట్‌ఫామ్స్ లేకపోవడంతో పూర్తిగా నేలపైన ధాన్యం ఆరబెట్టారు. వెలిమినేడులోని కొనుగోలు కేంద్రంలో ధాన్యం రాశుల మధ్య నిలిచిన నీటిని తొలగించేందుకు బుధవారం జేసీబీతో కాల్వను తీయాల్సిన వచ్చింది. చిన్నకాపర్తిలోని పీఏసీఎస్ కొనుగోలు కేంద్రంలో ధాన్యం రాశుల్లో మొలకలు వచ్చాయి. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరుతూ రైతులతోపాటు వెలిమినేడు సీపీఎం గ్రామశాఖ కార్యదర్శి పంది నరేష్ ఆధ్వర్యంలో డీఎస్‌ఓ వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందజేశారు.


నకిరేకల్ : మంగళపల్లిలో ధాన్యం రాశులను పరిశీలిస్తున్న నాయకులు

రోడ్లు ఊడ్చి వీఓఏల నిరసన


శాలిగౌరారం : రోడ్లు ఊడ్చి నిరసన తెలుపుతున్న వీఓఏలు

నకిరేకల్ : తమ సమస్యల పరిష్కారం కోసం నకిరేకల్‌లో వీఓఏలు చేస్తున్న నిరవధిక సమ్మెకు బుధవారం 10వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు కాంగ్రెస్ పార్టీ నాయకుడు దైద రవీందర్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్, యూసఫ్, ధనమ్మ, చెనగాని రాజశేఖర్, దైద సురేష్, నర్సింగ్ మహేష్, ప్రమోద్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

కేతేపల్లి : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కేతేపల్లి ఎంపీడీఓ కార్యాలయం ఎదుట వీఓఏలు చేస్తున్న నిరవధిక సమ్మె పదో రోజు బుధవారం కొనసాగింది. ప్రభుత్వం స్పందించకపోవడాన్ని నిరసిస్తూ ఎంపీడీఓ కార్యాలయ ఆవరణను వీఓఏలు చీపుళ్లతో ఊడ్చి శుభ్రం చేశారు. వీఓఏల సమ్మెకు బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మేడిపల్లి ప్రియదర్శిని సంఘీభావం తెలిపి సమ్మె శిబిరంలో కూర్చున్నారు. కార్యక్రమంలో వీఓఏల సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు తండు సుమీల, ఏడాకుల సంధ్య, ప్రధాన కార్యదర్శి కాడంగి వీరభద్రయ్య, సత్యనారాయణ, ముషం శ్రీను, రామసుశీల, మంగ, విజయ, సరిత, మరియరోజా, భాగ్యలక్ష్మి, విజయశాంతి తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ చిట్యాలలో వీఓఏలు చేపట్టిన నిరవధిక సమ్మె పదో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వీఓఏలు రోడ్లను ఊడ్చుతూ నిరసన తెలిపారు. డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు, వైఎస్సార్‌టీపీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పోకల అశోక్, కౌన్సిలర్ జమాండ్ల జయమ్మ శ్రీనివాస్‌రెడ్డి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నారబోయిన శ్రీనివాసులు, కాంగ్రెస్ నాయకులు జంపాల వెంకన్న, గంగారపు గణేశ్, వీఓఏల అధ్యక్షురాలు ఏదుళ్ల లక్ష్మి, గుడిసె పద్మ, వనజకుమారీ, సత్తమ్మ, విజయ పాల్గొన్నారు.

శాలిగౌరారం : వీఓఏలు మండల కేంద్రంలో చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారానికి పదో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వీఓఏలు రోడ్లు ఊడ్చి నిరసన తెలిపారు.

నాంపల్లి : స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట వీఓఏలు చేస్తున్న సమ్మె బుధవారం పదో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు రోడ్లు ఊడుస్తూ నిరసన వ్యక్తం చేశారు. రోజారాణి, భవాని, భిక్షపమ్మ, వసుమతి, సత్యం తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ మండలంలోని వీఓఏలు చేపడుతున్న నిరవధిక సమ్మె బుధవారం 10వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ వద్ద వీఓఏలు రోడ్లను ఊడుస్తూ నిరసన వ్యక్తం చేశారు. చంద్రకళ, మంజుల, పద్మ, సిరియాల, పాపాచారి, పురుషోత్తం, మానస, శాంతి, సుమలత, కవిత, భాగ్యలక్ష్మి, కరుణ, శిరీష, యమున పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

నార్కట్‌పల్లి : కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా సీపీఐ జాతీయ కమిటీ పిలుపు మేరకు ప్రచార జాతాలను నిర్వహిస్తున్నామని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్‌కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యుడు పబ్బు వీరస్వామి అన్నారు. బుధవారం నార్కట్‌పల్లిలో పాదయాత్ర కరపత్రాన్ని వారు విడుదల చేసి మాట్లాడారు. నల్లగొండ, నకిరేకల్ నియోజకవర్గాల్లో ఈ నెల 27 నుంచి 30వ తేదీ వరకు ప్రచార జాతా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి పెండ్యాల శంకర్, నార్కట్‌పల్లి పట్టణ కార్యదర్శి శ్రీపతి స్వామి, శిరబోయిన మల్లయ్య, దుబ్బ ముత్తయ్య తదితరులున్నారు.

డీసీఎం బోల్తా..

పదకొండు పశువులు మృతి

చిట్యాల: డీసీఎం అదుపుతప్పి బోల్తా కొట్టడంతో పదకొండు పశువులు మృతిచెందాడు. చిట్యాల పట్టణంలో చోటు చేసుకున్న ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. రంగారెడ్డి జిల్లా మంచాల మండలం చెన్నారెడ్డిగూడెం గ్రామానికి చెందిన డీసీఎం డ్రైవర్, ఓనర్ రమావత్ శరత్‌కుమార్, జడ్చర్ల జిల్లా రాజాపూర్ గ్రామానికి చెందిన పాతశవత్ రాజు, సేతెల్లి వెంకటకుమార్ కొంతకాలంగా పశువుల వ్యాపారం చేస్తున్నారు. వీరు వివిధ ప్రాంతాల్లో పశువులను కొనుగోలు చేసి హైదరాబాద్ కబేళాకు తరలిస్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం వీరు ముగ్గురితో పాటు సహాయకుడు శేషగిరితో కలిసి రాజమండ్రిలోని రాజానగర్‌లో 22 పశువులను కొనుగోలు చేశారు. వాటిని డీసీఎంలోకి ఎక్కించి హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. చిట్యాలకు చేరుకున్నాక హైవేపై గస్తీ నిర్వహిస్తున్న పోలీసులను తప్పించుకునేందుకు డీసీఎం డ్రైవర్ శరత్‌కుమార్ వాహనాన్ని వేగంగా నడిపాడు. దీంతో భువనగిరి రోడ్డు శివారులో జాతీయ రహదారి పక్కన గుంతలో వాహనం అదుపుతప్పి బోల్తా కొట్టింది. ప్రమాదంలో వాహనంలోని 22 పశువుల్లో 11 మృతిచెందగా 6 పారిపోయాయి. ఐదు పశువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పశువులను రవాణా చేస్తున్న నలుగురిని అరెస్ట్ చేసి, సుమోటోగా కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ధర్మా తెలిపారు.

రెగ్యులరైజ్ చేయాలని వినతి

నాంపల్లి : తమ సర్వీసును రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ మండలంలోని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు బుధవారం ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేతరవీందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బాబా, సయ్యద్, అంజయ్‌కుమార్, సంధ్య, నజీరా, ఉత్తమ్, కిరణ్, సుధాకర్‌ఉన్నారు.

బియ్యం అందజేత

నార్కట్‌పల్లి : మండలంలోని బాజకుంట గ్రామానికి చెందిన వర్కాల పరశురాములు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఎస్పీ మండల నాయకులు బుధవారం పరశురాములు కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చెరుకు శాంతికుమార్, ఉపాధ్యక్షుడు గణేశ్, ప్రధాన కార్యదర్శి లక్ష్మయ్య, యూత్ అధ్యక్షుడు మంద పరశురాములు ఉన్నారు.

ప్రెస్ క్లబ్‌కు ఫర్నీచర్ అందజేత


ఫర్నీచర్ అందజేస్తున్న పిల్లి రామరాజు

కనగల్ : కనగల్ ప్రెస్ క్లబ్‌కు ఆర్‌కేఎస్ ఫౌండేషన్ చైర్మన్ పిల్లి రామరాజు బుధవారం ఫర్నీచర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కనగల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు సుంకిరెడ్డి జగాల్‌రెడ్డి, మహేశ్వరి సూరి, రమేష్, రాయల సునీల్, అమృతరెడ్డి ఎంపీటీసీ యేరేడ్ల సర్వసతిసుధాకర్‌రెడ్డి, జినుకుంట్ల జయశంకర్, బక్క రాజశేఖర్, ఏటేళ్లి క్రాంతి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

కనగల్ మండల పరిధిలోని శేరి లింగోటం గ్రామానికి చెందిన పెద్దగోని రమేష్ ఇటీవల మృతిచెందాడు. బాధిత కుటుంబాన్ని పిల్లి రామరాజు బుధవారం పరామర్శించి రూ.10 వేలు అందజేశారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ పోషమళ్ల లింగయ్య, వజ్రంగౌడ్, నాగరాజు, నరేష్, నర్సింహ, ఉపేందర్, హరి, మహేష్, సురేష్, అంజి ఉన్నారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు

నల్లగొండ : నల్లగొండ పట్టణంలోని డైట్ కాలేజీలో 2006–08 విద్యా సంవత్సరానికి చెందిన విద్యార్థులు మంగళవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా నాటి గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డైట్ కళాశాల ప్రిన్సిపాల్ కె. నర్సింహ, వసుంధర, భిక్షమయ్య, రాఘవరెడ్డి, నర్సింహాచారి, సత్యనారాయణ, మంగారెడ్డి, ప్రసాదరావు, విద్యాసాగర్, పూర్వ విద్యార్థులు లక్ష్మయ్య, ఆంజనేయులు, ప్రతాప్, నాగరాజు, నరేష్, శ్రీనివాస్, రవి, సతీష్, సత్యనారాయణ, తులసి, శిల్ప తదితరులు పాల్గొన్నారు.